

# చన్నీళ్లు

ఓ. కామేశ్వరి

'రేవతమ్మా! మాడమ్‌గారు పిలుస్తున్నారు!' అటెండరు వచ్చి చెప్పగానే రేవతి కాబిన్‌వైపు చూసింది. మానేజర్ తనవంకే చూస్తోంది. ఆవిడ ఎందుకు పిలిచిందో రేవతికి అర్థమై, వాడిన మొహంతో అటు నడిచింది.

"ఏమిటండీ, రేవతిగారూ, రోజూ ఇలా ఆలస్యంగా వస్తున్నారు. ఇప్పుడు టైమెంతయింది? పదకొండు! ఎప్పుడో ఏదో ఒకపూట అంటే అర్థం చేసుకోవచ్చు కానీ, మూడు రోజుల నుంచి గంటా గంటన్నర ఆలస్యంగా వస్తున్నారు. ఏదన్నా అంటే అందంటారు. మీ రిలా చేస్తే నేను ఆఫీసులో డిసిప్లిన్ ఎలా మెయిన్‌టైన్ చేయాలో చెప్పండి! మీలాటి సీనియర్లుకూడా ఇంత బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే నే నేం యాక్షన్ తీసుకోవాలో మీరే చెప్పండి!" చాలా కరకుగా అంది సునీత.

రేవతి తల దించుకుంది అవమానంతో. "సారీ,

## సాహసబాలలు-17

1995 అక్టోబర్ నాలుగవ తేదీ సాయంకాలం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం చిమోలిగర్వాల్ జిల్లా శిరాన్ గ్రామంలోని పది సంవత్సరాల మాస్టర్ రమేష్‌సింగ్ తన స్నేహితుడు ఎనిమిదేళ్ల దీపుతో వారి గ్రామ సమీపంలోని అడవిలో గడ్డిమేతకోసం ఉదయమే వదిలిన తమ ఆవులమందను తోలుకువద్దామని బయలుదేరారు. అలా వాళ్లు వెడుతుంటే హఠాత్తుగా ఎక్కడనుంచి వచ్చిందో ఒక చిరుతపులి వచ్చి అమాంతం రమేష్‌మీదకు ఉరికింది. దాన్నుంచి తప్పించుకొనే ప్రయత్నంలో అతిధైర్యంతో రమేష్ తన కాళ్లతో రెండుమూడు సార్లు ఆ పులి ఛాతీపైన గట్టిగా తన్నాడు. తన స్నేహితుడు పడుతున్న దురవస్థను చూసిన దీపు గబగబా వెనుకకు పరుగెత్తుకుపోయి గ్రామంలోని పెద్దలకు ఆ విషయం చేరవేశాడు. అయితే వాళ్లు రమేష్ దగ్గరకు చేరేసరికే ఎలాగయితేనేమి ఆ చిరుతపులి బారినుండి తాను తప్పించుకోవడమేగాక, దానిని వెనుకకు తరిమికొట్టాడు.

### చిరుతపులిని ఢీకొన్న రమేష్



ఆ సంఘటనలో రమేష్ తొడకు చాలా పెద్ద గాయమై, ఆసుపత్రిలో చికిత్స పొందవలసి వచ్చింది. ఒంటరిగా చిరుతపులిని ఎదుర్కొని దానిని తరిమికొట్టిన రమేష్ ధైర్యసాహసాలు ప్రశంసనీయ మయినాయి.

**అనిపెద్ది వెంకటరమణరావు**

---

మేడమ్! మా పాపకి మూడు రోజుల నుంచి ఒకటే జ్వరం! నన్ను వదలకుండా ఒకటే ఏడుస్తోంది. క్రెష్‌లో దింపి వస్తుంటే మెడ కావలించుకుని ఏడుస్తూ వదలడంలేదు. అక్కడ నిద్రపుచ్చి వచ్చేసరికి బస్సు మిస్సయింది. అక్కడికీ గబగబా ఆటోలో వచ్చాను!" సంజాయిషీ ఇచ్చింది.

"మీ ప్రాబ్లెమ్స్ మీ కుంటాయి కాదనను. కానీ జీతం తీసుకుని ఉద్యోగం చేస్తున్నప్పుడు టైముకి రావాలి కదా! అంతగా అయితే సెలవు పెట్టండి!"

'కాజువల్ లీవు అంతా అయిపోయింది ...!' గొణిగింది రేవతి.

"ఎర్న్‌డ్ లీవు తీసుకోండి కావలిస్తే. అంతే కానీ మీ రిలా చేస్తే మిగతావారిని నేను ఎలా అదుపులో పెట్టగలను? నా పొజిషన్ ఆలో చించండి!"

రేవతి నిస్సహాయంగా చూసి తల ఆడించి వెనుదిరిగింది.

"ఆఁ.... ఆ చిట్‌ఫండ్ చెక్కులు ఈ నెలవి ఇప్పటిదాకా ఎస్.బి.లో జమ అవలేదని చాలామంది అడుగుతున్నారు. ఏమైంది ఆ విషయం?"

"ఈసారి ఆ లాట్ అంతా మిస్‌ప్లేస్ అయ్యాయి. మళ్లీ కొత్త చెక్కులు ఇష్యూ చేయమని రాశాం!"

"మరోసారి రిమైండ్ చెయ్యండి! అప్పుడే ఇవాళ నాలుగు ఫోన్లు వచ్చాయి!" గంభీరంగా అని, ఫైలు ముందుకి లాక్కుంది మానేజర్.

"ఏమంటోంది మిస్ సునీతగారు ...?" వాడిపోయిన మొహంతో సీటులోకి వచ్చి కూర్చున్న రేవతిని సానుభూతిగా చూసి అడిగింది పక్కసీటు వసుమతి.

'ఏమంటుంది? ఆలస్యంగా వచ్చినందుకు అక్షింతలు వేసింది!" శుష్కహాసం చేస్తూ అంది రేవతి. 'ఏం చెయ్యను, వసుమతీ! పాపకి అసలు ఒంట్లో బాగాలేదు. గుక్కపట్టి నీరసంతో ఒకటే ఏడుస్తోంది. కాస్త జ్ఞానం తెలుస్తోంది కదా! క్రెష్‌కి తీసుకెళ్లగానే మెడ కావలించుకుని వదలకుండా ఏడుస్తోంది. సెలవు పెడదామంటే అయిపోయింది!' రుద్ధమైన కంఠంతో అంది.

ఆమె కళ్లు తడి అయ్యాయి. జ్వరంతో ఉన్న పది నెలల కూతురుని, ఏడుస్తున్న కూతురుని నిర్దయగా వదిలి రావాల్సి వచ్చినందుకు తల్లిగా ఆమె మనసు తల్లడిల్లిపోతోంది. బిడ్డని నిస్స హాయంగా వదలిరావడం బాధ ఒకవైపు, తనకంటే ఐదేళ్లు జూనియర్ అయిన అమ్మాయి మానేజర్ సీట్లో కూర్చుంటే ఆమె ముందు దోషిలా తల దించుకుని సంజాయిషీ ఇచ్చుకోవలసి రావడం ఇంకా బాధగా ఉంది రేవతికి.

"మన బాధలు ఆవిడ కెలా తెలుస్తాయి? చక్కగా అమ్మా, నాన్నా దగ్గరుండి ఇల్లు, సంసారం నడిపిస్తుంటే చిలకలా సింగారించుకుని మడత నలగని చీరల్లో వచ్చి, ఆఫీసరు పోజులు పెడుతోంది. పెళ్లి, పిల్లలు, సంసార బాధ్యతలు ఉంటే మన పాట్లు తెలిసేవి!" కసిగా అంది వసుమతి.

"ఆవిడ్ని ఎందుకూ అనుకోవడం. ఉద్యోగం చేస్తున్నప్పుడు టైముకి రావాలని ఎవరన్నా అంటారు. మన బాధలు మనవి. ఇంతకీ ఇదంతా నా ఖర్మ! నా కళ్లముందు జాయిన్ అయిన అమ్మాయి ఆఫీసరుగా కూర్చుంటే ఆవిడ ముందు నిలబడాల్సి వచ్చి నందుకు నా కెంత బాధగా, అవమానంగా ఉందో - మొగుడు కొట్టినందుకు కాదు, తోడికోడలు నవ్వినందుకు అన్నట్టుంది పరిస్థితి! ఏమిటో ఈ ఉద్యోగాలు చేసి మనం సాధిస్తున్నది ఏముందో కానీ, పసిపిల్లలని - జబ్బుగా ఉన్న పాపని నిర్దయగా వదిలి ..." ఆమె గొంతు పట్టుకుని ఇక మాట్లాడలేక లెడ్జెరు ముందుకు లాక్కుని చెక్కుల ఎంట్రీ పని చూడసాగింది.

* * *

"ఏం అలా ఉన్నావు? ఒంట్లో బాగాలేదా?" సాయంత్రంనుంచి ముభావంగా, వాడిపోయిన మొహంతో ఉన్న రేవతిని చూస్తూ డైనింగ్ టేబుల్ దగ్గర అడిగాడు శివరాం.

"ఒంట్లో ఏం రోగం?" విసురుగా అంది రేవతి.

"ఏమి టలా రుసరుస లాడుతున్నావు? ఏం జరిగింది?"

"ఏం జరుగుతుంది. నా కిందవాళ్ల నా పై కుర్చీలో కూర్చుంటే వాళ్లముందు తల దించుకుని, నిల్చుని సంజాయిషీలు ఇచ్చుకునే దశ పట్టింది మీ వల్ల!" తీక్ష్ణంగా చూస్తూ అంది.

"బాగుంది. మధ్య నా మీద ఎగురుతావేం? నీ ఆఫీసులో కోపాలు నా మీద చూపిస్తా వేం?" శివరాంకూడా కాస్త కోపంగానే అన్నాడు.

"మీ వల్ల కాదూ రెండుసార్లు ప్రమోషన్ ఛాన్సులు వదులుకున్నదీ! 'పిల్లలతో ఒంటరిగా ఉండలేవు! రెండు కాపురాలు, ఖర్చులు' అంటూ నన్ను ఊదరగొట్టి ప్రమోషన్‌లు వదులుకునేవరకు ఊరుకున్నారా!" ఉక్రోషంగా అంది.

"బాగుంది. నీకు కష్టం అవుతుందని, ఇంకో ఊరు వెళ్లి ఒంటరిగా ఉండడానికి అవస్థ పడతావని అన్నాను. అదేదో నేరంలా నెపం నామీద తోస్తా వేం?" శివరాం గొంతు పెంచాడు.

"ఇప్పుడు వెళ్లు కావాలంటే! వెళ్తే ఒంటరిగా ఉండే ఇబ్బందులు ఏమిటో అప్పుడు తెలుస్తాయి నా మీద పడనక్కరలేదు! మహరాజులా వెళ్లు ఈసారి!" వ్యంగ్యంగా ఎత్తిపొడిచాడు.

రేవతి చురచుర చూసింది.

'వెళ్తా! తప్పక వెళ్తా! ఈసారి ఛాన్సు వచ్చినా వదులుకోను!" రేవతి కంచాలు పట్టుకుని విసురుగా లేచి వెళ్లిపోయింది.

* * *

ఆరు నెలల తర్వాత వచ్చిన ట్రాన్సఫర్ ఆర్డర్ కాగితం చేతిలో పట్టుకుని మిన్ను విరిగిమీద పడ్డట్టు దిగాలు పడిపోయింది రేవతి. తుని బ్రాంచి మానేజర్‌గా ప్రమోషన్ ఆర్డరు. ఈసారి ప్రమోషన్ తీసుకున్నా, తీసుకోకపోయినా ట్రాన్సఫర్ తప్పదని హెడ్డాఫీసు నుంచి తాఖీదు. ఎక్కడ హైదరాబాదు, ఎక్కడ తుని! పన్నెండు గంటల ప్రయాణం. వీకెండ్‌కి వచ్చిపోయే దూరం కాదు. చుట్టుపక్కల అయితే శని, ఆదివారాలు తనో, శివరామో వచ్చిపోయే వీలుండేది. ఇది ఎదురు చూసిన విషయమే అయినా, ఈసారి వెళ్లితీరాలని నిర్ణయించుకున్నా, తీరాచేసి ఆర్డరు రాగానే దిగాలుపడిపోయింది రేవతి.

"ఏం చేస్తావు మరి? వెళ్లక తప్పదు కదా! ఓ రెండు మూడేళ్లు కష్టపడాలి మరి ప్రమోషన్ కావాలంటే. అందరికీ హైదరాబాదే కావాలంటే కుదరదు కదా!" వసుమతి అంది బెంగగా చూస్తున్న రేవతితో.




'అదే, ఈసారి ఛాన్సు వదలకూడ దనుకున్నా కానీ, తీరా ఇప్పుడు ఎలా మానేజ్ చెయ్యాలో అని భయంగా ఉంది. పిల్లాడి చదువు, చంటి పిల్ల ... రెండు కాపురాలు, రాను పోను ఖర్చులు, నెలకోసారి మించి రాలేని దూరాభారం! శివరాం ఏమంటాడో?' కలతపడిన మనసుతో ఆ రోజంతా ఆలోచనతో గడిచిపోయింది రేవతికి.

* * *

"ఇంకేం, చాలా సరదా పడుతున్నావు కదా వెళ్లాలని ... వెళ్లు! వెళ్లు! ఒంటరిగా ఉండే ముచ్చట తీర్చుకో ఈసారి!" కాగితం చూసి ఎగతాళిగా ఎత్తిపొడిచాడు శివరాం.

'ఎత్తిపొడుపులు మానండి! నేను పదిరోజుల్లో జాయినవ్వాలి! ఈలోగా మనం ప్లాన్ చేసుకోవాలి!'

"ప్లాన్ చేసుకోడాని కేముంది? నీవు, పిల్లలు వెళ్లండి. ఇక్కడ నా పాట్లేవో నేను పడతాను!" నిర్లిప్తంగా అన్నాడు.

### కష్టమైన పని!

"మహా సముద్రా న్నయినా ఈజీగా ఈదగలం కానీ, సంసారాన్ని మాత్రం ఈదడం మహా కష్టం!"

"సముద్రంలో అయితే నీ ఈత నువ్వే ఈదుతావు. అదే సంసారంలో అయితే నీ భార్య చెప్పినట్లు ఈదాలి మరి!"

- **లకనం మూర్తి** (కాకినాడ)

"బాబుని తీసుకెళ్లను నేను. అక్కడ మంచి స్కూల్సు ఉండవు. ఇక్కడ ఎంత అవస్థపడి, ఎన్ని రికమండేషన్స్‌తో వాడికి మంచి స్కూల్లో సీటు వచ్చింది? ఐదారువేలు ఖర్చుపెట్టాం. మళ్లీ మళ్లీ కావాలంటే ఇక్కడ సీటు దొరకదు! అందుచేత వాడిని మీ దగ్గరే ఉంచుకోండి! నేను పాపని తీసుకెళ్లి నా అవస్థ నేను పడతాను! అక్కడ క్రెష్ అదీ ఉండదు బహుశా. ఇంట్లో ఉండే పనిమనిషిని చూసుకోవాలేమో! ముందెళ్లి జాయినై పరిస్థితులు చూసి వస్తాను. మీరు నాలుగురోజులు సెలవు పెడితే కావాల్సిన సామానూ అదీ తీసుకెళ్లి సర్దుకుని వద్దాం! ఎవరి కిష్టం ఉన్నా, లేకపోయినా ఈసారి ట్రాన్స్‌ఫర్ తప్పదు, రెండు మూడేళ్లు అవస్థ పడకా తప్పదు!" ఉదయం నుంచి ఆలోచించి ప్లాను చేసుకున్నాక రేవతికి కాస్త నిబ్బరంగా ఉందిప్పుడు.

"ఏమిటీ, బాబుని నేను పెట్టుకోవాలా? నా వల్ల ఏమవుతుంది? వాడిని చూడడం నాకేం వస్తుంది?" ఆశ్చర్యంగా అన్నాడు. "ఏదో నేను ఒక్కడినీ అయితే ఏ హోటల్లోనో ఏదో తింటాను. వాడిని పెట్టుకోవడం నా వల్ల కాదు. నీవు, పిల్లలు వెళ్లండి, నా ఏర్పాట్లు నేను చూసుకుంటాను!"

"వల్లకాకపోవడానికి ఏముందీ? మరీ చంటి వాడు కాదు. ఐదే ళ్లున్నాయి. ఈ పది రోజులూ కాస్త కుక్కరు పెట్టుకోవడం నేర్చుకోండి. పనిమనిషికి మరో వంద ఎక్కువ ఇస్తాను అని చెప్తాను. కూర తరిగి, వంటిల్లూ అదీ శుభ్రం చేయడం, బాబుకి నీళ్లు పోయడం, ఉదయం మీ ఇద్దరికీ టిఫిను బాక్సులోకి చపాతీలు చేయమని చెప్తాను. లేదంటే బ్రెడ్ తీసుకెళ్లండి. కుక్కరులో అన్నం, పప్పు వండుకుని, చారు, ఏ వేపుడు ముక్కలో చేసుకోండి! పచ్చళ్లు, పొడులు చేసి ఫ్రిజ్‌లో పెడతాను. మీరో, నేనో వచ్చినప్పుడల్లా కాస్త చేసి పెడుతుంటాను. శని, ఆదివారాల్లో మా అన్నయ్య, మీ అక్కయ్య ఉన్నారుగా! ఊరికే వెళ్తూండండి. నెలకి ఓసారి రెండు మూడు రోజులు సెలవు వచ్చినప్పుడు మనం వస్తూండచ్చు!" ఉదయం నుంచి ఆలోచించి పెట్టిన ప్లాను వివరించింది.

"ఇదంతా నా వల్ల కాదు! వాడిని పొద్దునే లేవడం, తయారుచెయ్యడం, వంటా వార్పూ ... ఇదంతా నా వల్ల కాదు. వాడిని తీసుకెళ్లి ఏ స్కూలుంటే దానిలో చేర్చు!" విసుగ్గా అన్నాడు.

"చూడండీ! వాడు నాకే కాదు, మీకూ కొడుకే! పిల్లల బాధ్యత నా ఒక్కర్తిదే కాదు. మీది కూడా అని మరిచిపోకండి!" కోపంగా అంది.

"పిల్లల పెంపకం ఆడదాని బాధ్యత అన్నది నీవే మరిచిపోతున్నావు!"

"అది ఆడది సంపాదించని రోజుల నాటి మాట! ఇల్లు, సంసారం, వంట, పిల్లలు ... ఇవన్నీ ఆడదాని బాధ్యత అనుకునే పాతరోజుల నాటి మాట! అప్పుడు సంపాదించడం కేవలం మగాడి బాధ్యతగా ఉండేది. ఇప్పుడు ఆడదీ సంపాదిస్తూ మగవాడి బాధ్యత సగం పంచుకున్నప్పుడు, ఆడదాని బాధ్యత సగం మగవాడు తీసుకోవాలి!' ' తీక్షణంగా అంది.

శివరాం ముఖంలో రంగులు మారాయి. మాటల కోసం తడుముకున్నాడు.

"చూడండీ! వాడికి మంచి స్కూల్లో మనం కావాలన్నప్పుడల్లా దొరకదు. వాడి భవిష్యత్తు ఆలోచించాలి మనం. అంతేకాక, ఒంటరిగా ఇద్దరినీ చూసుకోవడం నాకూ కష్టమే. వాడిని వదిలి వెళ్లడం నాకూ కష్టమే. కానీ వాడి భవిష్యత్తుకోసం త్యాగం చెయ్యాలి. అందుచేత మళ్లీ నాకు ట్రాన్స్‌ఫరు అయ్యేవరకు రెండు మూడేళ్లు కష్టపడాలి మనం. అలా కుదరదు అంటే, ఉద్యోగం మానేయమంటే మానేసి హాయిగా ఇంట్లో కూర్చుంటాను. ఇల్లు ఎలా నడిపేదీ మీ బాధ్యత!" నిష్కర్షగా అంది.

"పెద్ద బెదిరించకు ఉద్యోగం మానేస్తానంటూ. ఇంట్లో సుఖాలకోసం, నీ ఖర్చుల కోసం చేస్తున్నావు కానీ నా కోసం కాదు. మీ ఆడవాళ్లకి ఆర్థిక స్వాతంత్ర్యాలు కావాలని చస్తున్నారు!" హేళనగా అన్నాడు.

"బెదిరింపు ఎందుకు? మీరు ఊఁ అంటే ఈ క్షణమే వదిలేస్తాను! అంతేకానీ భార్య ఉద్యోగం చెయ్యాలి, కానీ ట్రాన్స్‌ఫర్లుండకూడదు, ఉన్న ఊర్లో అయితేనే ప్రమోషన్లు తీసుకోవాలని ... ఇన్ని షరతులతో ఉద్యోగాలు కుదరవు. మీకోసం ఇంట్లో ఇబ్బందుల కోసం మా ప్రమోషన్లు వదులుకుని మా జూనియర్లు మా కళ్లముందే ఆఫీసర్లయితే వాళ్లముందు తల దించుకుని నిలుచోవాలి. మీరు మా కోసం ప్రమోషన్లు వదులుకుంటారా? ఏం, బాబు చంటివాడిగా ఉన్నప్పుడు ప్రమోషను మీద కాకినాడ ట్రాన్స్‌ఫర్ అయితే నా కిబ్బంది అని వదులుకున్నారా? మూడేళ్లు ఒంటరిగా బాబుని పెట్టుకుని ఉండలేదూ నేను. మీకు భార్యలు ఉద్యోగాలు చెయ్యాలి, సంపాదించాలి. అవి మీకు మీ వేణ్నీళ్లకి చన్నీళ్లలా మాత్రమే కనిపిస్తాయి. ఆడది మీతో సమంగా సంపాదించినా అది మీ కంటికి ఆనదు. మీవే ఉద్యోగాలు, మావి ఊసుపోకకి, సరదాకి చేసే ఉద్యోగాలు! మీకంటే మేం పెద్ద స్థాయి ఉద్యోగాలలో ఉండకూడదు, ట్రాన్స్‌ఫ ర్లుండకూడదు. మీకు ఇబ్బందులు లేకుండా మా అవకాశాలు వదులుకుని ఉద్యోగం చేస్తూ వంటా, వార్పూ, పిల్లలూ చూసుకుంటూ ఇంటి బాధ్యత మాదే అన్నట్టు ప్రవర్తిస్తారు! పిల్లలకి రోగా లొచ్చినా, బంధువు లొచ్చినా, ఏం వచ్చినా మేమే సెలవులు పెట్టాలి. మా ఆఫీసర్లచేత మాటలు పడాలి! మాదీ మీలాంటి ఉద్యోగమే! ఇప్పటికైనా ఆడదాని సంపాదన కేవలం మీ వేణ్నీళ్లకి చన్నీళ్లలా చూడడం మానుకోండి! వేణ్నీళ్లలోనే చన్నీళ్లు కలపక్కరలేదు. చన్నీళ్లలోనూ వేణ్నీళ్లు కలప వచ్చన్నది అర్థం చేసుకుంటే బాగుంటుంది! కలపకపోయినా ఉత్తి చన్నీళ్లు ఆరోగ్యానికి మంచిదన్నది తెలుసుకోండి!" చాలా ఆవేశంగా మొదలుపెట్టి వ్యంగ్యంగా ముగించి, "అంచేత నేను ఉద్యోగానికి వెళ్లి జాయినవుతాను! బాబు విషయం ఏం చేస్తారో, ఎలా మానేజ్ చేసుకుంటారో అది మీ ప్రాబ్లెమ్!" నిష్కర్షగా చెప్పేసి లోపలికి వెళ్లిపోయింది రేవతి.